
సత్తుపల్లిరూరల్: లక్ష్మీదేవికి పూజ చేస్తున్న మహిళలు


సత్తుపల్లి: టపాసులు కాలుస్తున్న కుటుంబ సభ్యులు

దీపావళి.. వెలుగుల కేళి

దీపావళి పర్వదినాన్ని మండలాల్లోని అన్ని గ్రామాల్లో ఆదివారం, సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటా దీపాలు వెలిగించి.. చిన్నా పెద్ద తేడా లేకుండా టపాసులు కాల్చి సంబురాలు జరుపుకున్నారు. రాజస్థానీయులు సాంప్రదాయంగా లక్ష్మీదేవి పూజలు నిర్వహించారు. ఆయా ప్రాంతాల్లో జరిగిన వేడుకలలో ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


పెనుబల్లి : టపాసులు కాలుస్తున్న చిన్నారులు


ఎర్రుపాలెం: మీనవోలులో..


ముదిగొండ: కమలాపురంలో ఆకాశ దీపం వదులుతున్న మహిళలు


కొణిజర్ల: క్రాకర్స్ కాలుస్తున్న కుటుంబ సభ్యులు


సత్తుపల్లిటౌన్: లక్ష్మీదేవి పూజలో రాజస్థానీయులు


తల్లాడ: కుర్నవల్లిలో..

వంద రోజుల్లో 'గ్యారంటీ'గా అమలుచేస్తాం

- ఉచిత విద్యుత్ పేటెంట్ కాంగ్రెస్‌దే..
- ఎన్నికల ప్రచారంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

ఎర్రుపాలెం: కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే హామీ ఇచ్చిన మేరకు ఆరు గ్యారెంటీ స్కీంలను అమలు చేస్తామని సీఎల్పీ నేత, మధిర కాంగ్రెస్ అభ్యర్థి మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఎర్రుపాలెం మండలంలోని గట్లగౌరారం, సత్యానారయణపురం, నారాయణపురం, రాజుపాలెం, వెంకటాపురం, జమలాపురం, రేమిడిచర్ల, రామాపురం, కొత్తపాలెం గ్రామాల్లో భట్టి విక్రమార్క ఎన్నికల ప్రచారం చేశారు. ఈసందర్భంగా సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చి పదేళ్లయినారాష్ట్రంలో ప్రజల స్థితిగతులు మారలేదన్నారు. మిగులు ఆదాయంతో సోనియా గాంధీ తెలంగాణను ఇస్తే, సీఎం కేసీఆర్ అప్పుల కుప్పగా మార్చారని ఆరోపించారు. కాంగ్రెస్ వస్తేనే బతుకులు మారతానే విషయాన్ని ప్రజలు గుర్తించి తమను గెలిపించాలని కోరారు. కాగా, ఉచిత విద్యుత్ కాంగ్రెస్ పార్టీ పేటెంట్ అయితే... బీఆర్‌ఎస్ వచ్చాకే ఇస్తున్నట్లుగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ పాలకులు నిర్మించిన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారానే నేడు సరిపడా విద్యుత్ అందుబాటులోకి ఉందని తెలిపారు. 2004లోనే దివంగత వైఎస్ఆర్ ఉచిత విద్యుత్ అమలు ఫైల్‌పై తొలి సంతకం చేశారని గుర్తు చేశారు. ఈప్రచారంలో డీసీసీబీ డైరక్టర్ అయిలూరి వెంకటేశ్వరరెడ్డి, పీసీసీ సభ్యుడు శీలం ప్రతాపరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి, నాయకులు కోటా రాంబాబు, బొగ్గుల గోవర్ధన్‌రెడ్డి, మల్లెల లక్ష్మణరావు, బండారు నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.


బోనకల్ : భట్టికి ఘనస్వాగతం పలుకుతున్న పార్టీ శ్రేణులు

దొరలు కావాలా..
అన్నం పెట్టిన కాంగ్రెస్ కావాలా?

బోనకల్: దొరల పాలన కావాలో, అన్నం పెట్టిన కాంగ్రెస్ కావాలో ప్రజలు తేల్చుకోవాలని మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బోనకల్ మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారం చేసిన ఆయనకు తొలుత మహిళలు ఘనస్వాగతం పలికారు. ఆతర్వాత ఆలయాల్లో పూజలుచేసిన భట్టి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీలను చూసి బీఆర్‌ఎస్ నేతల వెన్నులో వణుకు పుట్టిందన్నారు. అయినప్పటికీ ప్రజలను మరోమారు మోసం చేయడానికి బీఆర్‌ఎస్ యత్నిస్తోందని మండిపడ్డారు. ఏదిఏమైనా తాము అధికారంలోకి రావడం, ఆ వెంటనే ఆరు గ్యారంటరీలను అమలుచేయడం ఖాయమని తెలిపారు. జెడ్పీటీసీ మోదుగు సుధీర్‌బాబు, నాయకులు పైడిపల్లి కిషోర్, బందం నాగేశ్వరావు, గాలి దుర్గారావు, అమిరేశి ప్రమీలతో పాటు కాంగ్రెస్, సీపీఐ నాయకులు పాల్గొన్నారు.

మరోమారు ఆశీర్వదించండి

తల్లాడ: ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండే తనను మరోమారు ఆశీర్వదించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం తల్లాడలో గడప గడపకు, షాపు షాపుకూ తిరుగుతూ ఓట్లు అభ్యర్థించారు. కల్లూరు రోడ్డు నుంచి ప్రారంభమైన ప్రచారం బస్టాండ్ సెంటర్, వైరా రోడ్, కొత్తగూడెం రోడ్డు తిరిగి కల్లూరు రోడ్డులోని స్టేట్ బ్యాంక్ వరకు తిరిగారు. కోలాటం, డప్పు నృత్యాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఏ రాష్ట్రంలో లేని విధంగా సీఎం కేసీఆర్ అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, వైరా ఏఎంసీ వైస్ చైర్మన్ దూపాటి భద్రరాజు, రైతుబంధు మండల కన్వీనర్ డి.వెంకట్ లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, బద్దం కోటిరెడ్డి, దిరిశాల దాసురావు, జీవీఆర్, గుండ్ల వెంకటేశ్వర్లు, అయిలూరి ప్రదీప్‌రెడ్డి, దగ్గుల రాజశేఖర్‌రెడ్డి, శీలం శ్రీనివాసరెడ్డి, అశోక్, సుదర్శన్, నరేష్‌రాజు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సండ్ర సమక్షంలో చేరికలు..

కల్లూరు/కల్లూరురూరల్/పెనుబల్లి: కల్లూరు పట్టణంలోని ఎన్ఎస్‌పీ, ఖాన్‌ఖాన్‌పేట, చంద్రుపట్ల రోడ్డులలో ఎమ్మెల్యే సండ్ర విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కల్లూరు శాంతినగర్, పెద్దకోరుకొండి గ్రామాల నుంచి పలువురు ప్రజలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. అదే విధంగా కల్లూరురూరల్ మండలంలోని పెద్దకోరుకొండికి చెందిన షేక్ ఉస్మాన్, బాష, రహీం షరీఫ్, సలీం షరీఫ్, షేక్.సైదులు, సత్తార్, హుస్సైన్, ఉమ్మర్‌లు బీఆర్‌ఎస్‌లో చేరారు. పెనుబల్లి మండలంలోని లింగగూడెం గ్రామానికి చెందిన వడ్లమూడి కృష్ణయ్య, తుమ్మలపల్లి లక్ష్మణరావు, వేటూరి వెంకటప్పయ్య, సత్యనారాయణ, తుమ్మలపల్లి రమేష్‌లతో పాటు పలు కుటుంబాల వారు బీఆర్‌ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ పార్టీలో చేరిన వారందరికీ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. జెడ్పీటీసీలు మోహన్‌రావు, అజయ్‌కుమార్, రైతు సమన్వయ కమిటి మండల కన్వీనర్ రఘు, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షులు వెంకట్రావు, రామారావు, ప్రసాద్, రామకృష్ణ, ఇస్మాయిల్, కమ్లి, మౌర్య, మేకలకృష్ణ, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.


తల్లాడ: పండ్ల వ్యాపారిని ఓటు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య

క్లుప్తంగా

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

వైరా/ఏన్కూరు: వైరా మున్సిపాలిటీ పరిధి రెండో వార్డుకు చెందిన బత్తుల చిన్ని, ఓర్సు పుల్లమ్మ, గడదాసు స్వాతి ఆధ్వర్యాన కాంగ్రెస్‌లోని 30 కుటుంబాల వారు సోమవారం బీఆర్‌ఎస్‌లో చేరారు. వీరికి వైరా బీఆర్‌ఎస్ అభ్యర్థి బానోత్ మదన్‌లాల్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించగా, ముళ్లపాటి సీతారాములు, నాయకులు మద్దెల రవి, విశ్వేశ్వరరావు, కృష్ణార్జునరావు, డాక్టర్‌మురళీ కృష్ణ పాల్గొన్నారు. కాగా, ఏన్కూరు మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ ప్రచారం చేశారు. జెడ్పీటీసీ బుజ్జితో పాటు సురేష్‌నాయక్, మోహన్‌రావు పాల్గొన్నారు.

నియామకం


నియామక పత్రం అందుకుంటున్న సామేలు

సత్తుపల్లిటౌన్: క్రైస్తవులు కలిసికట్టుగా దేశంలో క్రిస్టియన్ల అభివృద్ధికి సహకరించే వారికి ఎన్నికల్లో అండగా ఉండాలని ఎన్‌సీసీ రాష్ట్ర అధ్యక్షుడు అలవాల కరుణాకర్ అన్నారు. సోమవారం సత్తుపల్లిలో జరిగిన సమావేశంలో ఎన్‌సీసీ పొలిటికల్ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడిగా నియామకం పొందిన పింగళి సామేలుకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన ఎన్‌సీసీ రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో జాతీయ, రాష్ట్ర నాయకులు సంజయ్ ఆనంద్, విద్యాసాగర్, అల్లం ప్రభాకర్‌రెడ్డి, కేఎస్ ప్రకాశరావు, డాక్టర్ బాబురావు, రాజా, ఏసుదాసు పాల్గొన్నారు.

రోడ్లపై గుంతలు పూడ్చివేత


గుంతలు పూడ్చుతున్న తనికెళ్ల జీఎస్ఆర్ ట్రస్టు సభ్యులు

కొణిజర్ల: మండలంలోని తనికెళ్ల సమీపంలో ఖమ్మం–వైరా ప్రధాన రహదారిపై పడిన గుంతలను తనికెళ్లకు చెందిన గడల సీతారామయ్య మెమోరియల్ ట్రస్టు సభ్యులు సిమెంట్ కాంక్రీట్‌తో పూడ్చారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యులు మాట్లాడుతూ.. ఇన్సూరెన్స్, హెల్మెట్, లైసెన్స్ అంటూ వాహనదారులకు పలు ఆంక్షలు పెట్టే అధికారులు రోడ్లు బాగు చేయించడంలో మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు ఉంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

గులాబీజెండా ఎగరడం ఖాయం

బోనకల్/చింతకాని: మధిర గడ్డపై గులాబీజెండా ఎగరడం ఖాయమని జెడ్పీచైర్మన్ మధిర బీఆర్‌ఎస్ అభ్యర్థి లింగాల కమల్‌రాజ్ అన్నారు. మండలంలోని బోనకల్, ఆళ్లపాడు, గోవిందాపురం(ఏ), రాయన్నపేట, మోటమర్రి, కలకోట, బ్రాహ్మణపల్లి, రాపల్లి గ్రామాలతో పాటుగా.. చింతకాని మండలంలోని మండల పరిధిలోని చినమండవ, సీతంపేట, తిమ్మినేనిపాలెం, తిరుమలాపురం, కోమట్లగూడెం, నాగిలిగొండ, ప్రొద్దుటూరు గ్రామాల్లో ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మధిర నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ప్రభంజనం నడుస్తుందన్నారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో కార్యకర్తలు కమల్‌రాజ్ సమక్షంలో బీఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో కమల్‌రాజ్‌కు పార్టీ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బంధం శ్రీను, మండల అధ్యక్ష, కార్యదర్శులు మల్లిఖర్జున్, నాగేశ్వరరావు, బానోత్ కొండ, చావా వెంకటేశ్వరరావు, సుధాకర్‌రావు, జెడ్పీటీసీ సభ్యుడు పర్చగాని తిరుపతి కిషోర్, వైస్ ఎంపీపీ హనుమంతు రావు, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు రమేష్, బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పుల్లయ్య, ప్రధాన కార్యదర్శి వెంకట్రామయ్య, గ్రామసర్పంచ్‌లు శ్రీదేవి, రమాదేవి, సురేష్, రాజేష్, ఎంపీటీసీ సభ్యుడు భగవాన్, భారతమ్మ పాల్గొన్నారు.


బోనకల్: మాట్లాడుతున్న జెడ్పీచైర్మన్ లింగాల కమల్‌రాజ్, పక్కన నాయకులు

ఎమ్మెల్యేగా కమల్‌రాజ్‌ని గెలిపించాలి..

ఎర్రుపాలెం: మధిర బీఆర్‌ఎస్ అభ్యర్థి, జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్‌ని మధిర ఎమ్మెల్యేగా గెలిపించాలని మధిర ఏఎంసీ మాజీ చైర్మన్ చావా రామకృష్ణ, మండల కమిటీ అధ్యక్షుడు పంబి సాంబశివ రావు, ఎంపీపీ శిరీష, జెడ్పీటీసీ కవితలు సోమవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ అప్పారావు, ఎంపీటీసీ మస్తాన్‌వలీ, పుల్లారెడ్డి, బాబుసా, హుస్సేన్, చిరంజీవి, బాజీ, పద్మ, రాము, రవి, శ్రీను, సరోజిని ఉన్నారు.

నామినేషన్ల పరిశీలన పూర్తి

మధిరలో ఐదు నామినేషన్లు తిరస్కరణ..

మధిర: మధిర నియోజకవర్గంలో మొత్తం 22 మంది అభ్యర్థులకు గానూ 33 నామినేషన్లకు దాఖలు అయ్యాయి. సోమవారం అధికారులు స్క్రూటీని నిర్వహించగా.. వీరిలో బహుజన్ సమాజ్ పార్టీకి చెందిన మండూరి శారద, రమేష్ దారెల్లి, సీపీఐ(ఎం) పార్టీకి చెందిన మద్దాల ప్రభాకర్‌రావు, స్వతంత్ర్య అభ్యర్థులు తడికమళ్ల నరసింహారావు, గంధం పుల్లయ్య నామినేషన్లు తిరస్కరించారు. మిగిలిన 17 మంది అభ్యర్థుల నామినేషన్లను అనుమతించారని రిటర్నింగ్ అధికారి గణేష్ తెలిపారు.

సత్తుపల్లిలో ఆరు..

సత్తుపల్లి: నియోజకవర్గంలో మొత్తం 28 మంది అభ్యర్థులకు గానూ.. 41 నామినేషన్లకు దరఖాస్తు కాగా 6 నామినేషన్లు తిరస్కరించారు. వీరిలో కాంగ్రెస్ డమ్మీ అభ్యర్థి మట్టా దయానంద్ రెండు సెట్లు, బీజేపీ (డమ్మీ) నంబూరి శిరీష రెండు సెట్లు, సీపీఎం (డమ్మీ) కొలికపోగు సర్వేశ్వరరావు రెండు సెట్ల నామినేషన్లు తిరస్కరించగా.. 25 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారని ఆర్‌ఓ అశోక్ చక్రవర్తి తెలిపారు.


మధిర: నామినేషన్లను పరిశీలిస్తున్న అధికారులు

వైరాలో ఒకటి..

వైరా: వైరాలో మొత్తం 16 మంది అభ్యర్థులు 23 సెట్ల నామినేషన్లు దాఖలు చేశారు. సోమవారం నిర్వహించిన నామినేషన్ల పరిశీలనలో సీపీఎంకి చెందిన వజ్జా రామారావు నామినేషన్ తిరస్కరణకు గురైందని వైరా ఆర్‌ఓ బి.సత్యప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం పదిహేను మంది అభ్యర్థులు బరిలో ఉండగా.. ఈ నెల 15 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉండగా కాంగ్రెస్, బీఆర్‌ఎస్ పార్టీల రెబల్ అభ్యర్థులు బరిలో ఉంటారా లేదా అనేది తేలనుంది.

కాంగ్రెస్‌కు అండగా ఉండాలి

కల్లూరురూరల్: ఆర్యవైశ్యులు కాంగ్రెస్‌కు అండగా ఉండాలని జిల్లా కాంగ్రెస్ నాయకుడు డాక్టర్‌మట్టా దయానంద్ కోరారు. సోమవారం కల్లూరులో ఏర్పాటు చేసిన ఆర్యవైశ్యుల సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ.. ఆర్యవైశ్యుల అభివృద్ధికి పార్టీ పాటుపడుతుందని.. ఆర్యవైశ్య ప్రముఖులు రాజకీయాల్లో ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని వారందరికీ కాంగ్రెస్‌పార్టీ ప్రముఖ స్థానం కల్పించిందన్నారు. ఈ ఎన్నికల్లో సత్తుపల్లి అభ్యర్థి మట్టారాగమయికి మద్దతు ఇచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అదే విధంగా స్థానిక కృష్ణా మ్యాంగోమార్కెట్ ఆవరణలో నిర్వహించిన కాంగ్రెస్ ముఖ్య నాయకుల, కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నాయకులు ప్రభాకర్‌రావు, చందర్‌రావు, రంగారెడ్డి, మోహన్‌రావు, సత్యంబాబు, ఫక్రుద్దిన్, మోహన్‌నాయక్, బాజీ, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ నాయకుల ప్రచారం..

తల్లాడ: తల్లాడ పట్టణంలో సత్తుపల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మట్టా రాగమయి దయానంద్ విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పత్తి హమాలీలకు వారు మేనిఫెస్టోను వివరించి, ఆరు గ్యారంటీలను తెలుపుతూ హస్తం గుర్తుపై ఓటేసి రాగమయిని గెలపించాలని కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, దగ్గుల రఘుపతిరెడ్డి, వీరారెడ్డి, కృష్ణారెడ్డి, కిరణ్, నాగిరెడ్డి పాల్గొన్నారు.

ఓటు హక్కుపై అవగాహన

ముదిగొండ: ప్రతి ఒక్కరూ ఓటు హక్కుపై అవగాహన కలిగిఉండాలని ఎంపీడీఓ అశోక్ అన్నారు. మండలంలోని ముదిగొండ, వల్లబిలో సోమవారం ఓటు హక్కు వినియోగంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఓటర్లు తమ ఓటును నిజాయతీగా వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీఓ సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు సంపత్, ఇంతియాజ్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించండి

ముదిగొండ/కల్లూరురూరల్: ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించాలని మధిర సీపీఎం అభ్యర్థి పాలడుగు భాస్కర్, సత్తుపల్లి అభ్యర్థి మాచర్ల భారతి కోరారు. సోమవారం ముదిగొండ మండలంలోని పెద్దమండవ, బాణాపురం, గంధసిరి, కమలాపురం, వల్లబి, పమ్మి, మల్లన్నపాలెం, చిరుమర్రి, గ్రామాల్లో మరియు కల్లూరురూరల్ మండలంలోని లింగాల, చెన్నూరు, యజ్ఞ నారాయణపురం, పెద్ద కోరుకొండి, తాళూరు, వెంకటాపురం తదితర గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం అనారోగ్యంతో ఉన్న సీపీఎం సీనియర్ నాయకుడు మట్టూరి భద్రయ్య, చెరుకూరి శంకర్‌రావులను కలిసి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తమకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి భట్టు పురుషోత్తం, జిల్లా కమిటీ సభ్యుడు మాదినేని రమేష్, నాయకులు గోపాల్, వెంకటేశ్వరావు, తన్నీరు కృష్ణార్జునరావు, హనుమంతరావు, వీరభద్రం, నరసింహారావు నాయుడు, చందర్‌రావు, జమలయ్య, కృష్ణయ్య, కనకయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

సీపీఎం అభ్యర్థిని గెలిపించండి..

ఏన్కూరు/కారేపల్లి: వైరా నియోజకవర్గంలో ప్రజాసమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థికి ఈ ఎన్నికల్లో మద్దతు తెలపాలని సీఐటీయూ జాతీయ ఉపాధ్యక్షుడు మందనపు సాయిబాబా కోరారు. ఏన్కూరులో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. సీపీఎం అభ్యర్థి భూక్యా వీరభద్రాన్ని గెలిపించాలన్నారు. నాయకులు డి.నాగేశ్వరావు, బానోతు బాలాజీ, ఏర్పుల రాములు పాల్గొన్నారు. అలాగే, కారేపల్లి మండలంలోని పలు గ్రామాల్లో వీరభద్రం తరఫున జరిగిన ప్రచారంలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. నాయకులు బొంతు రాంబాబు, మెరుగు సత్యనారాయణ, కొండెబోయిన నాగేశ్వరరావు, నరేందర్, బన్సీలాల్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీలో చేరిక

వైరా: వైరా నియోజకవర్గ బీఆర్‌ఎస్ యూత్ అధ్యక్షుడు చల్లా సతీష్ నేతృత్వంలో వైరా మండల యువజన విభాగం అధ్యక్షుడు జవ్వాజి నాగరాజుతో పాటు మరో 70 కుటుంబాలు బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి పీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కోకన్వీనర్, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. మాజీ సర్పంచ్ కామ సురేష్‌తో పాటు తాటిపూడిలో జవ్వాజి నాగరాజు ఆధ్వర్యంలో 40 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ పొంగులేటి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.


వైరా: చల్లా సతీష్‌కు కాంగ్రెస్ కండువా కప్పుతున్న మాజీ ఎంపీ పొంగులేటి

భట్టి, పొంగులేటి, తుమ్మల సమక్షంలో చేరికలు..

చింతకాని: చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య బీఆర్‌ఎస్ పార్టీకి సోమవారం రాజీనామా చేశారు. అనంతరం ఖమ్మంలో సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పార్టీ కండువా కప్పి ఎంపీపీ పూర్ణయ్యను పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు భాస్కర్, గోపి, కిషోర్, నాగార్జున్, గోవిందరావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, నబీ, వెంకటేశ్వర్లు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సత్తుపల్లిరూరల్: పట్టణంలోని మాజీ కౌన్సిలర్ దాసరి వెంకటేశ్వరరెడ్డి తన అనుచరులతో సోమవారం బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ మట్టా దయానంద్ సమక్షంలో పార్టీలో చేరారు. అదే విధంగా ప్రచారం చేస్తున్న రాగమయి సమక్షంలో 20 కుటుంబాలు పార్టీలో చేరాయి. కార్యక్రమంలో నర్సింహారావు, అప్పారావు, వెంకటనారాయణ, వెంకటేశ్వరరావు, ప్రసాద్, కమల్‌పాషా, లక్ష్మయ్య పాల్గొన్నారు.

పెనుబల్లి: మండలంలోని భవన్నపాలెం గ్రామానికి చెందిన 30 కుటుంబాలు సోమవారం జిల్లా కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వియంబంజర్ సప్తపది ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ మండల నాయకుల సమావేశంలో వారంతా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోకు ఆకర్షితులై చేరారు. పార్టీలో చేరిన వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

కారేపల్లి మండలంలో బీఆర్‌ఎస్‌కు షాక్

12మంది సర్పంచ్‌లు, ఇద్దరు ఎంపీటీసీలు..

కారేపల్లి: మండలంలో బీఆర్‌ఎస్ పార్టీకి ఎదురుదెబ్బ తగిలినట్లయింది. పలు గ్రామాల నుంచి 11 మంది బీఆర్‌ఎస్ సర్పంచ్‌లతో పాటుగా సీపీఎం నుంచి ఒక సర్పంచ్‌తో పాటుగా ఇద్దరు ఎంపీటీసీలు కూడా కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. ఖమ్మంలో వీరందరికీ మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన సర్పంచ్‌ల్లో సత్యనారాయణ, బద్రి, పద్మామంగీలాల్, విజయనాగేశ్వరరావు, లక్ష్మణ్, ఆదినారాయణ, సక్రాం, రజినీరామారావు, మౌనిక, స్వర్ణవీరన్న, రాంజీ ఉండగా.. సీపీఎంకు చెందిన సర్పంచ్ ఇందిరాజ్యోతి ఉన్నారు. బీఆర్‌ఎస్ ఎంపీటీసీ సభ్యులు సోనిజామ్లా, రమేష్ సహా పలువురు నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. ఆదివారం ఉదయం కాంగ్రెస్ కండువా కప్పుకున్న సర్పంచ్‌ల్లో ధర్మసోత్ మౌనిక, పిల్లలమర్రి స్వర్ణవీరన్న, మాలోత్ రాంజీ, మొగిలి ఆదినారాయణ మళ్లీ సాయంత్రానికి బీఆర్‌ఎస్ అభ్యర్థి మదన్‌లాల్ సమక్షాన బీఆర్‌ఎస్ కండువా కప్పుకున్నారు.


కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ సర్పంచ్‌లతో నాయకులు

భజ్యాతండాకు చెందిన 50కుటుంబాలు..

కారేపల్లి మండలంలోని భజ్యాతండా గ్రామానికి చెందిన 50కుటుంబాలు వివిధ పార్టీల నుంచి అజ్మీర సురేష్, హేమ్లా నాయక్‌ల ఆధ్వర్యంలో వైరా కాంగ్రెస్ అభ్యర్థి రాందాస్‌నాయక్, రాజశేఖర్ సమక్షంలో ఆదివారం వైరా క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్‌లో చేరాగా.. సూర్యతండాలో వివిధ పార్టీల నుంచి సుమారు 50 కుటుంబాలు కాంగ్రెస్‌లో చేరాయి. పార్టీలో చేరిన వారిలో అజ్మీర సామ్యా, అకియా, భాసియా, జి కుమార్, జి రవి, రమేష్, కిషోర్, మోహన్‌లాల్, మల్లు, బాలు, ప్రసాద్, వెంకట్రమణ, కాంతారావు తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో మంజుల, చంద్రప్రకాశ్, తిరుపతిరావు, రాంబాబు, నాగేశ్వరరావు, స్రవంతి పాల్గొన్నారు.